


www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

మంగళవారం । 03 । మార్చి । 2026 । పేజీలు: 08


### ప్రజావాణి ఫిర్యాదులు

# సత్వరం పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

**ఆన్‌లైన్‌లో మండల తహశీల్దార్, ఎంపిడిఓలతో మాట్లాడి సమస్యలు పరిష్కారంకు కలెక్టర్ ఆదేశాలు**

**ప్రజావాణిలో 148 దరఖాస్తుల స్వీకరణ**




**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత అధికారులు సత్వరం పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో ఇంచార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,రెవెన్యూ అదనపు కలెక్టర్ హరిప్రియలతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుండి వచ్చిన వినతులు స్వీకరిస్తూ వారు చెప్పిన సమస్యలు సావధానంగా విని సమస్యల పరిష్కారంకు అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. మండల ..మిగతా 2లో



# అవినీతికి తావివ్వం

# అభివృద్ధే మా లక్ష్యం

**కరీంనగర్ స్ఫూర్తితో రాష్ట్రమంతటా టౌన్ ప్లానింగ్**

**కరీంనగర్ మేయర్, డిప్యూటీ మేయర్లతో కలిసి టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్ష**

**టౌన్ ప్లానింగ్ అధికారులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ దిశా నిర్దేశం**

**కరీంనగర్ కార్పొరేషన్‌లో మార్పుకు శ్రీకారం చుట్టిన బండి సంజయ్**



**కరీంనగర్, అక్షిత బ్యూరో :** "ఒక్క అవకాశం ఇవ్వండి... కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగించండి. మార్పు చూపిస్తా. అవినీతికి తావు లేకుండా కరీంనగర్ ను అభివృద్ధి చేస్తామని " మున్సిపల్ ఎన్నికల్లో ఇదే ప్రధాన అస్త్రంగా చేసుకుంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేసిన ప్రచారమిది. బండి సంజయ్ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన కరీంనగర్ ..మిగతా 2లో

# పెండింగ్ పెట్టొద్దు పరిష్కరించాలి

**కలెక్టర్ బి.చంద్రశేఖర్**



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :** ఈ ఆర్థిక సంవత్సరం ముగియనున్న దృష్ట్యా ఆయా శాఖల ద్వారా నిర్దేశించిన లక్ష్యాలను నూటికి నూరు శాతం సాధించడంపై జిల్లా అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ చెప్పారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని, పెండింగ్‌లో ..మిగతా 2లో

# అలక్ష్యం వద్దు వెంటనే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో ఆలస్యం చేయకూడదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ..మిగతా 2లో



# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య**

**మంచిర్యాల, అక్షిత న్యూస్:** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ ..మిగతా 2లో

## పెండింగ్ పెట్టొద్దు పరిష్కరించాలి

**మొదటి పేజీ తరువాయి...**

పెట్టుకోవద్దని అన్నారు. అలాగే ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను సైతం ఎప్పటికప్పుడు పరిష్కరించాలని చెప్పారు. హాస్టళ్ల తనిఖీపై నిర్దేశించిన ప్రొఫార్మాలో మండలాల ప్రత్యేక అధికారులు నివేదికను సమర్పించాలని చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరం మార్చి 31 తో ముగియనున్నందున ఆయా పద్దుల కింద మంజూరైన నిధులు, చేపట్టిన పనులను నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేసేలా అన్ని శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని, బడ్జెట్ వృధా కాకుండా చూడాలని అన్నారు. వేసవి కార్యచరణ ప్రణాళిక కు సంబంధించి ప్రత్యేక అధికారులు వెంటనే మండల స్థాయిలో సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. ఉపాధి హామీ, స్కాలర్షిప్ ల మంజూరు, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ఇతర ఇంజనీరింగ్ శాఖలు, తదితర శాఖల ద్వారా చేపట్టిన పనులన్నిటిని ఎట్టి పరిస్థితులలో ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు పూర్తి చేయాలన్నారు. రానున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.మార్చి 15 నుండి 20 మధ్యలో రబీ ధాన్యం కొనుగోలు ప్రారంభం కానున్న దృష్ట్యా మండలాల ప్రత్యేక అధికారులు భాగస్వాములు కావాలని, రాష్ట్ర జిల్లా స్థాయి నుండి ఎప్పటికప్పుడు రూపొందించే అన్ని రకాల కార్యాచరణ పనులలో భాగస్వాములై విజయవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు జాబితా సవరణలో భాగంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. రంజాన్ సందర్భంగా ముస్లిం మైనార్టీలకు ప్రభుత్వం ఇచ్చే తోఫా పంపిణీ, మహిళా యోజన, కుట్టు మిషన్ల పంపిణీ, తదితర కార్యక్రమాలన్నింటిని మండలాల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని చెప్పారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సోమవారం మొత్తం (123) ఫిర్యాదులు రాగా, రెవిన్యూ శాఖకు (59) ఫిర్యాదులు, జిల్లా అధికారులకు(64) ఫిర్యాదులు వచ్చాయి.

## అలక్ష్యం వద్దు వెంటనే పరిష్కరించాలి

**మొదటి పేజీ తరువాయి...**

ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు.

ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ విద్యా సంస్థలు, వసతి గృహాలు తనికి చేస్తూ ఉండాలని తెలిపారు. వేసవి కాలం, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నీటి ఎద్దడి ఉండే ప్రాంతాలు గుర్తించి, నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు యూరియా యాప్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పిస్తూ ఉండాలన్నారు. జిల్లాలో ఫిబ్రవరి 8వ తేదీ నుంచి ప్రారంభమైన యూరియా బుకింగ్ యాప్ ద్వారా, ఇప్పటివరకు రైతులు, 1 లక్షా 60 వేల యూరియా బస్తాలు బుక్ చేసుకొని, 1 లక్షా 40 వేల యూరియా బస్తాలు తీసుకున్నారని చెప్పారు. ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్నందున, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత మండలాల్లో పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తూ ఉండాలన్నారు. సీఎం కప్ పోటీలలో రాష్ట్రస్థాయిలో జిల్లాకు 4 బంగారు పతకాలు, 8 వెండి పతకాలు, 13 కాంస్య పతకాలు కలిపి మొత్తం, 25 పతకాలు రావడం గర్వకారణం అని తెలిపారు. ఇందుకుగాను, అధికారులకు, కోచ్ లకు, క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు.

అంతకుముందు, ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన డిసిఓ నర్సయ్య ఆత్మకు శాంతి చేకూరాలని కలెక్టర్, అధికారులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లా అధికారి మృతి చెందడం బాధాకరమైన విషయమని విచారం వ్యక్తం చేశారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి తావివ్వం అభివృద్ధే మా లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి...**

ప్రజలు చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా బీజేపీకి అత్యధిక స్థానాలను అప్పగించి మేయర్ పీఠాన్ని కట్టబెట్టారు. ఈ నేపథ్యంలో బండి సంజయ్ ఇచ్చిన మాటకు కట్టుబడి కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రక్షాళనకు నడుం బిగించారు. అందులో భాగంగా కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావులతో కలిసి ఈరోజు ఉదయం కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో సమావేశమయ్యారు. టౌన్ ప్లానింగ్ విభాగం డీసీపీ, ఎసీపీలుసహా సిబ్బంది అంతా హాజరైన ఈ సమావేశంలో "ఇప్పటిదాకా ఒక లెక్క. ఇకపై మరో లెక్క. ఇళ్ల నిర్మాణాలకు అనుమతుల కోసం డబ్బులు అడగొద్దు...బాధితులను ఇబ్బంది పెట్టొద్దని , అవినీతికి తావు లేకుండా ఇంటి అనుమతుల కోసం వచ్చే ప్రజలకు సులువుగా అనుమతి ఇవ్వాలన్నారు. బ్రోకర్ల ద్వారా ఏజెన్సీలను పెట్టుకుని ప్రజలను వేధిస్తూ లంచాలు తీసుకుని అనుమతి ఇవ్వాలనుకుంటే మాత్రం ఉపేక్షించే ప్రసక్తే లేదని, అలాంటి వాళ్లు ఎవరైనా ఉంటే వెంటనే బదిలీపై వెళ్లవచ్చన్నారు. నిజాయితీగా రూల్స్ ప్రకారం పనిచేసే వాళ్లపై రాజకీయ ఒత్తిళ్లు ఉండవని,వాళ్లపై ఈగ కూడా వాలనివ్వనన్నారు.ఈ సందర్బంగా బండి సంజయ్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బందిని ఉద్దేశించి



మాట్లాడుతూ మిమ్ముల్ని బెదిరించడానికో, భయపెట్టడానికో సమావేశపరచలేదు, పూర్తి పారదర్శకతో పనిచేయాలని, నిజాయితీగా, నిబంధనల ప్రకారం పనిచేస్తూ ఇంటి పర్మిషన్ల కోసం మీ వద్దకు వచ్చే ప్రజలకు సులువుగా అనుమతి ఇచ్చే విషయంలో మీకు పూర్తిగా స్వేచ్ఛనిస్తున్నామని తెలిపారు. సిబ్బంది ఎవరైనా తప్పు చేస్తే భగవంతుడు కూడా మిమ్ముల్ని కాపాడలేరని, రాజకీయ ఒత్తిళ్లు వచ్చినా పట్టించుకోవద్దన్నారు. తమ బీజేపీ కార్పొరేటర్ల నుండి ఒత్తిళ్లు రాకుండా చూసుకునే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు.మున్సిపల్ సిబ్బంది మాత్రం నిజాయితీగా ఉంటూ నిబంధనల ప్రకారం పనిచేయాల్సిందేనన్నారు. నిబంధనలకు భిన్నంగా అధికార పార్టీతో అంటకాగుతూ అవినీతికి పాల్పడుతూ ప్రజలను ఇబ్బంది పెడితే మాత్రం నష్టపోయేది మీరేనని హితవు పలికారు.ఇకపై కార్యాలయానికి వచ్చే ప్రజలను ఇబ్బంది పెట్టకుండా చిరునవ్వుతో పలకరించాలని,వారికి నిబంధనలను వివరించి అందుకు అనుగుణంగా అనుమతి కోసం దరఖాస్తు చేసుకునేలా సహకరించాలని సూచించారు.టౌన్ ప్లానింగ్ లో అవినీతిపై మీడియాలో వార్తలు వస్తే వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకుంటే సులువుగా అనుమతి ఇవ్వాలే తప్ప నిబంధనల పేరుతో రకరకాల కొర్రీలు పెట్టి ప్రజలను ఆఫీసుల చుట్టూ కాళ్లరిగేలా తిప్పించుకోకుండా ఇంటి నిర్మాణం కోసం అనుమతి ఇవ్వాలన్నారు. అందుకోసం మున్సిపల్ ఆఫీసుకు వచ్చే ప్రజల కోసం "హెల్ప్ డెస్క్" తరహా టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రత్యేక పేరుతో డెస్క్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. కరీంనగర్ మున్సిపల్ పాలక వర్గం మారింది... నెలరోజుల్లో కచ్చితంగా మార్పు కన్పించాలి... కొత్త పాలకవర్గం మార్క్ చూపాల్సిందేనని కొంత మంది అధికారులు సొంతంగా బ్రోకర్లను, ఏజెన్సీలను ఏర్పాటు చేసుకుని వాళ్ల ద్వారా పనులు చేయిస్తూ పైసలు దండుకుంటున్నారని ఇకపై అట్లా ఉండటానికి వీల్లేదన్నారు. పెద్ద ఎత్తున సీఎస్సార్ ఫండ్స్ ద్వారా అతి త్వరలోనే "అటల్ క్యాంటీన్" లను ఏర్పాటు చేసి ఆసుపత్రులు, మార్కెట్ కూడళ్లలో పేదలకు పౌష్టికాహారంతో కూడిన భోజనాన్ని కడుపు నిండా పెట్టేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు.

# ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి

**మొదటి పేజీ తరువాయి...**

తహశీల్దార్లు,ఎం.పి.డి.ఓ లతో సంబంధిత మండల సమస్యలు ఫిర్యాదులు స్వీకరించి వారితో ఆన్లైన్ లో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.తహశీల్దార్,ఎశీ పి.డి.ఓ, ఎం.పి.ఓ సోమవారం మండల ప్రజావాణి కార్యక్రమం కు హాజరై ప్రజల సమస్యలు పరిష్కారంకు చొరవ చూపాలని సూచించారు.మిడ్జిల్ మండల తహశీల్దార్, ఎంపిడిఓలతో మాట్లాడి పాఠశాల ఆక్రమణ,పెన్షన్ సంబంధించిన సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

వయోవృద్ధులు తమ కుమారుడు నిరాదరణకు గురైన వారు ఫిర్యాదులపై ఆర్.డి.ఓ కు ఆదేశాలు జారీ చేశారు. ల్యాండ్ సర్వే, రెవిన్యూ, గృహ నిర్మాణం, వృద్ధాప్య పెన్షన్ లు, మున్సిపాలిటీ, పంచాయతీ, ఇతర శాఖల సంబంధించిన వివిధ సమస్యలపై 148 అంది ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదులు అంద చేశారు. ఇంచార్జి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ సిఎం ప్రజావాణి, ప్రజావాణిలో వచ్చిన పెండింగ్ లో నున్న ఫిర్యాదులు వెంటనే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లా అధికారులు తమకు కేటాయించిన గురుకులాలు, హాస్టల్ లు పిబ్రవరి మాసంకు సంబంధించి తనిఖీలు పూర్తి చేయాలని ఆయా అధికారులకు సూచించారు. సమావేశంలో జడ్ పి.సిఈఓ వెంకట రెడ్డి,

డిఆర్.డి.ఓ నర్సింహులు, ఆర్ డిఓ నవీన్ తదితరులు పాల్గొన్నారు

లినూతన కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎస్.పి.,రెవెన్యూ అధనపు కలెక్టర్,అధికారులులి

నూతన కలెక్టర్ ఖుష్బూ గుప్తా ను కలెక్టర్ కార్యాలయంలో ఎస్.పి. డి.జానకి,రెవెన్యూ అధనపు కలెక్టర్ హరిప్రియ, ఆర్ డిఓ నవీన్,జడ్ పి సిఈఓ వెంకట రెడ్డి,షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిని సునీత,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె. కృష్ణ, జిల్లా సాధారణ ఆసుపత్రి సూపరిండెంట్ డా.రంగా అజ్మీరా, బిసి సంక్షేమ శాఖ అధికారిని ఇందిర,మత్స్య శాఖ అధికారిని రాధా రోహిణి,ఎల్ డిఎం చంద్ర శేఖర్, వివిధ శాఖల అధికారులు,సిబ్బంది

తదితరులు కలిసి మొక్క, పుష్పగుచ్చంలు అంద చేసి శుభాకాంక్షలు తెలిపారు

# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**మొదటి పేజీ తరువాయి...**

మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన గజెల్లి నర్సయ్య తన భూమిలోకి కొందరు అక్రమంగా చొరబడి బోర్ వేశారని, ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం దుగ్నేపల్లి గ్రామానికి చెందిన కాసిపాక విజయ్ కుమార్, బెల్లంపల్లి పట్టణం కాంట్రాక్టర్ బస్తీకి చెందిన దాగం చరణ్ తాము తెలంగాణ మలిదశ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని పోరాడామని, తమ పేర్లను ఉద్యమకారుల జాబితాలో నమోదు చేయాలని కోరుతూ వేరువేరుగా అర్జీలు సమర్పించారు. భీమిని మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ అబ్ రార్ తమ తాత ముత్తాతలకు చెందిన షెత్ సింధీ భూములను అన్యాక్రాంతం కాకుండా తమకు వర్తించే విధంగా న్యాయ సహాయం అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన చునార్కర్ తారాబాయి, చునార్కర్ శ్యాం రావు తాము సంవత్సరాలుగా కాస్తు, కబ్జాలో ఉండి సాగు చేసుకుంటున్న భూమికి నూతన పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ వేరువేరుగా అర్జీలు సమర్పించారు. మందమర్రి మండలం అందుగులపేట గ్రామానికి చెందిన బొద్దుల స్వప్న దివ్యాంగురాలు అయిన తనకు ప్రభుత్వ పథకాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం శ్రీరాంపూర్ కు చెందిన పోలికోట సుజిత్ నిరుపేద ట్రాన్స్ జెండర్ అయిన తనకు రెండు పడక గదుల ఇండ్ల పథకంలో ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. డీ మార్కేషన్, జాతీయ రహదారుల విస్తరణలో అవార్డు పెంచాలని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, ప్రభుత్వ భూముల కబ్జాలు, బఫర్ జోన్ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని, అభివృద్ధి చర్యలు తీసుకోవాలని, అంత్యోదయ కార్డు మంజూరు కొరకు ఇతర అంశాలపై దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని దుద్దిల్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మంథని నియోజకవర్గ శాసనసభ్యులుగా ప్రజలకు ఎనలేని సేవలు చేశారని, మంథని ప్రాంత అభివృద్ధిపై విశేష కృషి చేశారని తెలిపారు. ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక



# పశ్చిమ అభివృద్ధే లక్ష్యంగా అభివృద్ధి..

**అభివృద్ధికి ప్రజలు సహకరించాలి**

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



**కాజీపేట్ , అక్షిత ప్రతినిధి :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం రోజున 48, 49 డివిజన్ల పరిధిలో సుమారు రూ.9.37 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.7.50 కోట్ల వ్యయంతో ఎన్ఐటీ నుంచి లోటస్ కాలనీ వరకు ఆర్‌డీబీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ రహదారి రెండు వైపులా సెంటర్ లైటింగ్ వ్యవస్థతో నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 48వ డివిజన్‌లో రూ.50 లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణం, రూ.1.37 కోట్లతో లో లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.

దర్గా రైల్వే ట్రాక్ అవతల నివసించే ప్రజల గేట్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ కుసూర్ పాషా,హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, కార్పొరేటర్లు మానస రాంప్రసాద్, సర్తాజ్ బేగం,సీనియర్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీపాదరావుకు నివాళులు



**కరీంనగర్, అక్షిత బ్యూరో :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతిని జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అధికారికంగా ఘనంగా నిర్వహించారు.

కరీంనగర్ బస్టాండ్ చౌరస్తాలో గల శ్రీపాదరావు విగ్రహానికి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన శ్రీపాదరావు చిత్రపటానికి జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్ సహా పలువురు అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# ఇండ్లతోనే పేదల సొంతింటి కల సాకారం

**డిప్యూటీ మేయర్ మరేపల్లి సురేందర్**





**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:** మహబూబ్ నగర్ నియోజకవర్గ 11వ డివిజన్ బండమీదిపల్లిలో కుర్వ శ్రీను–సుజాత లా నూతనంగా ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశంలో పాల్గొన్న డిప్యూటీ మేయర్ మరేపల్లి సురేందర్ రెడ్డి ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిరుపేదల ఎన్నో సంవత్సరాల కల నేడు నిజమవుతోందని, ఇందిరమ్మ ఇండ్లు ప్రజలకు ఆత్మగౌరవంగా నిలిచాయి" అని డిప్యూటీ మేయర్ అన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారులను ఎంపిక చేసి, నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో ఇందిరమ్మ ఇండ్లు డబ్బు జమ చేస్తున్నామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పేదలకు భద్రత, ఆత్మవిశ్వాసం, గౌరవాన్ని అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని, ప్రతి పేద కుటుంబానికి స్వంత ఇల్లు నిర్మించే వరకు తను కృషి చేస్తాను అని డిప్యూటీ మేయర్ మరేపల్లి సురేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 30వ కార్పొరేటర్ గిరి గౌడ్, 23వ కార్పొరేటర్ రమేష్ రెడ్డి, డీలర్ శ్రీనివాసులు, బుచ్చన్న, ఆంజనేయులు, వెంకటస్వామి, తిరుపతయ్య గౌడ్, గంగ యాదవ్, రాములు,మహేందర్,అన్వర్, శ్రీను,రాజు, రామచందర్, ఇప్పలి రాజు, శరత్, నవీన్, మహేష్ నాయక్, కాశీమ్, పెద్దలు, ముఖ్య నాయకులు, నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# "సంఘటన్ సృజన్ అభియాన్" శిక్షణా సర్టిఫికేట్ అందజేత



**కాజీపేట్, అక్షిత ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసే లక్ష్యంతో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో వికారాబాద్‌లో నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుల పది రోజుల శిక్షణా శిబిరం ముగిసింది. ఈ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన వెంకట్రాంరెడ్డికి టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఏఐసీసీ రాష్ట్ర ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ సోమవారం నాడు "సంఘటన్ సృజన్ అభియాన్" సర్టిఫికేట్‌ను అందజేశారు.

ఈ కార్యక్రమంలో సంస్థాగత బలోపేతం బూత్ స్థాయి నుండి పార్టీని పటిష్టం చేయడం, నాయకత్వ సామర్థ్యాలను పెంచుకోవడంపై ఈ శిక్షణ సాగింది. ప్రజా సమస్యలపై పోరాడేందుకు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జిల్లా అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శులు, ప్రోగ్రాం చైర్మన్ సచిన్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా వంశీ చందర్ రెడ్డి, టీపీసీసీ ముఖ్య నాయకులు, ఇతర జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**ఆత్మకూర్(ఎం)అక్షిత న్యూస్:** మండల పరిధిలోని తుక్కాపురం గ్రామ నివాసి అయిన ప్రముఖ యక్షగాన కళాకారుడు గడ్డం అంజయ్య అనారోగ్య కారణంగా ఇటీవల మృతి చెందారు.గత 62 సంవత్సరాలుగా ఒక సంఘంగా ఏర్పడి కష్టసుఖాలలో పాలుపంచుకుంటున్న వ్యక్తి హఠాత్ మరణం చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ..కుల సంఘం తరఫునుంచి వారి కుమారులైన భిక్షపతి,రమేష్ లకు 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గడ్డం రాజలింగం,గడ్డం స్వామి,గడ్డం రామ నరసయ్య,గడ్డం యాదగిరి, గడ్డం ముత్తిలింగం,గడ్డం సుదర్శనం,వెంకటయ్య, ధనంజయ్,చంద్రమౌళి, శ్రీనివాస్,చక్రపాణి,గణేష్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# వానల్ పాడ్ రైతు వేదికలో ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు





**నిర్మల్ అక్షిత బ్యూరో, మార్చి 2:** నిర్మల్ జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో వానల్ పాడ్ రైతు వేదికలో ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఆయిల్ ఫామ్ పంట సాగులో అనుసరించాల్సిన శాస్త్రీయ విధానాలు, నీటిపారుదల పద్ధతులు, ఎరువుల యాజమాన్యం, పురుగులు--తెగుళ్ల నివారణ చర్యలు మరియు వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు వివరించారు.

ఈ సందర్భంగా ముధోల్ వ్యవసాయ శాస్త్రవేత్త కార్తీక్ మాట్లాడుతూ, ఆయిల్ ఫామ్ పంటలో సరైన దూరం పాటించడం, సమయానికి ఎరువుల వినియోగం, నీటి నిర్వహణ ముఖ్యమని సూచించారు. డివిజనల్ ఉద్యాన అధికారి జావిద్ పాషా రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు మరియు సబ్సిడీల వివరాలు తెలియజేశారు. ఉద్యాన విస్తీర్ణ అధికారి మోయిన్ మియా, వ్యవసాయ విస్తీర్ణ అధికారి లక్ష్మి పంట సంరక్షణపై సాంకేతిక సూచనలు అందించారు.

సర్పంచ్ నాగలక్ష్మి రైతులు కొత్త పంటల సాగులో ముందడుగు వేసి ఆదాయం పెంచుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆయిల్ ఫామ్ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అధికారుల బృందం ఆయిల్ ఫామ్ తోటలను సందర్శించి క్షేత్ర స్థాయిలో సూచనలు అందించారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవము



**ఆత్మకూర్(ఎం)అక్షిత న్యూస్:** మండల పరిధిలోని కొరటికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం రోజున ఘనంగా స్వపరిపాలన దినోత్సవము నిర్వహించారు.ముఖ్య అతిథి గా పాల్గొన్న స్థానిక సర్పంచ్ కట్టేకోల సుశీల హనుమంత్ మాట్లాడుతూ ఒక్క రోజు అధికారులుగా ప్రజా ప్రతినిధులుగా ఉపాధ్యాయులుగా వేషధారణ చేసిన విద్యార్థులు నిజ జీవితంలో కూడా ఇలాంటి ఉన్నత స్థానాలలో స్థిర పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటరామిరెడ్డి,ఏఏపిసీ చైర్మన్ ఎల్లమ్మ,హనుమంతు,బుడిగే వెంకటయ్య,ఉపాధ్యాయులు వెంకన్న,స్వామి,రవి, వరప్రసాద్,శ్రీనివాస్ చారి,అనురాధ,వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులుగా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేలా చూడాలి

## నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

### ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మేయర్‌కు ఘన సన్మానం





**నల్గొండ, అక్షిత ప్రతినిధి :** ప్రభుత్వం ప్రజల కోసం తీసుకువస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసేలా జర్నలిస్టులు కృషి చేయాలని నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి కోరారు. నల్గొండ మొట్టమొదటి మేయర్ గా బాధ్యతలు స్వీకరించిన బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డిని సోమవారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నల్లగొండలోని ఆమె నివాసంలో శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా జర్నలిస్టులు కృషి చేయాలని, కార్పొరేషన్ పరిధిలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో ప్రజా సంక్షేమంతో పాటు నల్లగొండలో సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతామని అందులో జర్నలిస్టుల భాగస్వామ్యం కూడా అవసరం అన్నారు. ఏళ్ళ తరబడి ఎదురు చూస్తున్న జర్నలిస్టుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు తమ వంతుగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పులిమామిడి మహేందర్ రెడ్డి, గాదె రమేష్, టీయూడబ్ల్యుజే 143 అధ్యక్షులు గుండగోని జయశంకర్ గౌడ్ మాట్లాడుతూ నల్గొండ కార్పొరేషన్ అభివృద్ధికి జర్నలిస్టులుగా తమ వంతు సహకారం అందిస్తామని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటుపడాలని మంత్రి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి జర్నలిస్టులకు సహాయ, సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, జర్నలిస్టులు వెంకట్ రెడ్డి, అల్లి మల్లికార్జున్ యాదవ్, దండంపల్లి రవికుమార్, ఉబ్బని సైదులు, నీలం వెంకటమధు, రెడ్డిపల్లి యాదగిరి, పిల్లలమర్రి శ్రీనివాస్, ముచ్చర్ల విజయ్, ముచ్చర్ల శ్రీనివాస్, కారింగు శ్రీనివాస్, చింత యాదగిరి, రవిశంకర్, వినోద్, రమేష్, పెద్దగోని మధు, పామనగుండ్ల నవీన్,భోగరి రామకృష్ణ, ఓడపల్లి మధు, రవి, కత్తుల హరి, కట్ట యాదయ్య, పెరుమాళ్ళ విజయ్ కుమార్, జానీ, నవీన్ గౌడ్, రామకృష్ణ, శివ, రవి తదితరులు ఉన్నారు.

# కోదాడను జిల్లాగా ప్రకటించాలి..

## తెలంగాణ రాష్ట్ర తూర్పు ముఖ ద్వారం కోదాడ...

## బీజేపీ సీనియర్ నాయకుడు సాతులూరీ హనుమంతరావు



**కోదాడ అక్షిత ప్రతినిధి:** పరిశ్రమలు, వ్యాపార రంగా అభివృద్ధికి కీలకమైన, అనువైన ప్రాంతం కోదాడ ను జిల్లా గా ప్రకటించాలని బీజేపీ సీనియర్ నాయకుడు సాతులూరీ హనుమంతరావు సోమ వారం ఒక ప్రకటన లో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోదాడ, హుజూర్ నగర్ రెండు నియోజక వర్గాలు, మూడు మున్సిపాల్టీలు,12 మండలాలు కలిపి కోదాడ ను జిల్లా చెస్తే కోదాడ, హుజూర్ నగర్ ప్రాంతాలు విద్యా , వైద్య, వాణిజ్య, వ్యాపార, పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేస్తాయన్నారు. జిల్లా గా కోదాడ ను మార్చడానికి అన్ని అర్హతలు ఉన్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవ చూపి కోదాడ ను జిల్లా చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో 9 మండలాలతో ములుగు ను జిల్లా చేశారని, కోదాడ ను జిల్లా చేయడం ఈ ప్రాంత అభివృద్ధిలో భాగం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేకాకుండా గ్రీన్ ఫీల్డ్ హైవే తో ఖమ్మం పట్టణం కు 20 నిమిషాల్లో చేరుకోవడం పలు రకాల వ్యాపార సంబంధాలు మెరుగుపరచడానికి గ్రీన్ బిల్ హైవే దోహదపడుతుంది. తెలంగాణ ముఖద్వారం కోదాడ ను జిల్లాగా మార్చడం తో ఆంధ్రప్రదేశ్లోని కృష్ణాజిల్లా, గుంటూరు జిల్లాలకు అతి సమీపంలో ఉండడం, ఆంధ్ర రాజధాని అమరావతికి అతి సమీపంలో ఉండడంతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వ్యాపార దిగ్గజాలకు కోదాడ జిల్లాగా మారినట్లయితే ఈ ప్రాంతంలో అనేక పరిశ్రమలు నెలకొల్పే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కోదాడని జిల్లాగా ప్రకటించినట్లయితే అనేక పరిశ్రమలతో పాటు అనేక వ్యాపార రంగాలలో కోదాడ ప్రథమ స్థానంలో నిలిచేందుకు ఉపకరిస్తుందని అన్నారు. కోదాడను జిల్లాగా ప్రకటించడం వల్ల ఈ ప్రాంతంలోని నిరుద్యోగ యువతీ యువకులకు కార్మిక కర్షక వర్గాల ప్రజలకు, వ్యాపార రంగంలో ఉన్నవారికి అనేక రకాలుగా ఉపయోగపడుతుందని తద్వారా ఈ ప్రాంత అభివృద్ధికి, రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుందని బిజెపి సీనియర్ నాయకుడు సాతులూరి హనుమంతరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఉచిత మెగా వైద్యశిబిరం

# కరపత్రం ఆవిష్కరణ



**అక్షిత న్యూస్ మునగాల:** నేడు సూర్యాపేట జిల్లాకేంద్రలో జిల్లా పరిషత్ కార్యాలయంలో నేటి నుంచి. జరుగుతున్న. సర్పంచ్ ల శిక్షణా తరగతులు సందర్భంగా మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామ పంచాయతీ లో. ఈ నెల 4 వ తేదీన గ్రామ పంచాయతీ కార్యాలయం లో. స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ మరియు. గ్రామ పంచాయతీ పాలక వర్గం. సంయిక్త ఆధ్వర్యంలో. యశోద హాస్పిటల్స్ మలక పేట్ వారి సహకారంతో జరిగే. ఉచిత మెగా వైద్యశిబిరం కరపత్రాలను సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ. ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా పంచాయతీ అధికారి యాదగిరి. చేతుల మీదుగా. కరపత్రాన్ని. ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీపీవోయాదగిరి మాట్లాడుతూ నర్సింహా పురం గ్రామ పంచాయతీ పరిసర గ్రామాల ప్రజలు ఈ వైద్య శిబిరం. ద్వారా. నిర్వహించే. వివిధ రకాల గుండె పరీక్షలను అనుభవజ్ఞులైన డాక్టర్ ల చే ఉచితంగా నిర్వహించడంఅభినందనీయం అని సర్పంచ్ లు గ్రామ అభివృద్ధి తో పాటు ఇలాంటివైద్య శిబిరాలు ఏర్పాటు చేసివారి ఆరోగ్య భద్రత కోసం. క్రుషి చేయాలని అలాగే. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో పాటు. ఇలాంటి. వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి. గ్రామం లో. సామాజిక సేవా కార్యక్రమాలు. నిర్వహిస్తున్న. సత్యనారాయణ సేవలు అభినందనీయం అని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో. మునగాల ఎంపీవో. డి నరేష్. మునగాల మండల సర్పంచ్ ల ఫోరం. అధ్యక్షులు అమరబోయిన. మట్టయ్య. గౌరవ అధ్యక్షులు. సుంకర పిచ్చయ్య ఉపాధ్యక్షులు. చల్లా గురవయ్య. సర్పంచ్ లు. విలాస కవి వసుంధర రమేష్ రాజుబొబ్బిలి లావణ్య వెంకటరెడ్డి రాములమ్మ. వెంకటాద్రి సురేందర్ రెడ్డి వెంకటేశ్వర్లు

# ఆరోగ్యంపై అందరూ శ్రద్ధ చూపాలి

**షాద్ నగర్ జిల్లా అదనపు న్యాయమూర్తి ఎస్ స్వాతి రెడ్డి**

**అపోలో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో మెగా వైద్య ఆరోగ్య శిబిరం**

**శిబిరంలో హాజరైన న్యాయమూర్తులు ఎం .సాహితి, ప్రవీణ్ కుమార్**

**షాద్ నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ విజయవంతం**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** అందరూ ఆరోగ్యాన్ని శ్రద్ధతో కాపాడుకోవాలనీ ప్రతి ఆరు మాసాలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మండల న్యాయ సేవధికార సంస్థ చైర్మన్, జిల్లా అదనపు న్యాయమూర్తి ఎస్ స్వాతి రెడ్డి సూచించారు. సోమవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కోర్టు సముదాయంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నర్వ వేణుగోపాలరావు,




గుండుబావి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అపోలో హాస్పిటల్స్ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి ఎస్ స్వాతి రెడ్డి వైద్య ఆరోగ్య శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఆమె కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎంతో అవసరమని ప్రతి ఆరు మాసాలకు ఒకసారి తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని పేర్కొన్నారు. దీర్ఘకాలిక వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలని రోజువారీగా వ్యాయామం చేయాలని సూచనలు చేశారు. బార్ అసోసియేషన్ తరపున అపోలో హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా న్యాయవాదుల కోసం వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం శుభ పరిణామం ఆమె అభిప్రాయపడ్డారు. ఇంకా ఈ శిబిరంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం సాహితి, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రవీణ్ కుమార్ తదితరులు శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నర్వ వేణుగోపాలరావు, గుండుబావి శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ అపోలో హాస్పిటల్స్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. రాత్రింబవళ్లు కేసుల విషయమై ఆలోచిస్తూ అనేక దీర్ఘకాలిక వ్యాధులకు నేడు న్యాయవాదులు గురవుతున్నారని కనీసం ఆరోగ్యం పట్ల జాగ్రత్త తీసుకోకుండా విధి నిర్వహణలో ఎల్లప్పుడూ తల మునుకలై ఉంటున్నారని అందుకే వారి అవసరాలను దృష్టిలో పెట్టుకుని కోర్టు ప్రాంగణంలో ఈరోజు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని రకాల వైద్య పరీక్షలు, మెడిసిన్స్ అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో

అపోలో ఆస్పత్రి ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ మిట్టల్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సిమ్రాన్, డాక్టర్ కిరణ్ బేడీ, డా. నిహారిక, కంటి వైద్యులు కృష్ణ , అమీన్ , సాయి కిరణ్, మార్కెటింగ్ విభాగం సైదులు, వంశీకృష్ణ, ల్యాబ్ సిబ్బంది సునీల్, శ్రావణి తదితరులు పాల్గొన్నారు

# అందె మోహన్‌ను సత్కరించిన నీల



**షాద్‌నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ అందె మోహన్‌కు ఘన సన్మానం**

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** షాద్‌నగర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన అందె మోహన్ ను సోమవారం సామాజిక కార్యకర్త నీల రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. 14వ వార్డు కౌన్సిలర్‌గా అత్యధిక మెజారిటీతో విజయం సాధించి, వైస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన యువ నాయకుడు అందె మోహన్ అంకితభావంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నీల రవీందర్ మాట్లాడుతూ.. యువకుడు, ఉత్సాహవంతుడైన అందె మోహన్ వైస్ చైర్మన్‌గా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వార్డు అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన ఆయన, ఇప్పుడు మున్సిపాలిటీ మొత్తానికి తన సేవలని విస్తరించడం సంతోషకరమని పేర్కొన్నారు. అనంతరం ఆయనను శాలువాతో కప్పి, మెమొంటోతో ఘనంగా సత్కరించారు. పాల్గొన్న ప్రముఖులు ఈ సన్మాన కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని అందె మోహన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పాల్గొన్న వారిలో ఎల్కుర్తి నారాయణ (ఫరూక్ నగర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు) హన్మారి మురళీధర్ (మండల మాజీ అధ్యక్షులు) శ్యాం సుందర్, భక్తవత్సల్, నిరంజన్, మల్లేష్, అభిలాష్, వేణు, తేజ, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు. చివరగా అందె మోహన్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో గెలిపించిన 14వ వార్డు ప్రజలకు మరియు తనను వైస్ చైర్మన్‌గా ఎన్నుకున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు షాద్‌నగర్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు..

## దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచొద్దు

**కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా**





**కరీంనగర్, అక్షిత బ్యూరో :** ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వెను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు వారి స్థాయిలో ప్రతి దరఖాస్తును పరిష్కరించాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి దరఖాస్తు పై విచారించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. శాఖల వారీగా దరఖాస్తుల స్వీకరణ, పరిష్కారం, పెండింగ్ వంటి అంశాలను సమీక్షిస్తానని తెలిపారు. దరఖాస్తులను తమ వద్ద పెండింగ్లో ఉంచవద్దన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి సోమవారం 345 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డిఓ మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## జీఎం కార్యాలయంలో డి. శ్రీపాదరావు జయంతి వేడుకలు



**మందమర్రి రూరల్, అక్షిత న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఉమ్మడి రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్ దివంగత,డి. శ్రీపాదరావు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ, యూనియన్ నాయకులు, సిబ్బంది ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన నాయకుడు డి. శ్రీపాదరావు అని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా ఆయన సమర్థవంతంగా విధులు నిర్వహించి విశిష్ట సేవలు అందించారని తెలిపారు. ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం జి.ఎల్. ప్రసాద్, ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, డీజీఎం పర్సనల్ అశోక్, సీఎంఓఏఐ జాయింట్ సెక్రటరీ రవి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ, ఏఐటీయూసీ జీఎం స్ట్రక్చర్ కమిటీ సభ్యుడు రమణ తదితరులు పాల్గొన్నారు.

## కూరెళ్ళ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం



**ఆత్మకూర్(ఎం)అక్షిత న్యూస్:** మండల పరిధిలోని కూరెళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో స్వపరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది.విద్యార్థులు డీఈఓ,ఎంఈఓ,కలెక్టర్,ఎమ్మెల్యే, ఎడ్యుకేషన్ మినిస్టర్,టీచర్స్ గా పలు ముఖ్య పాత్రలు పోషించి గ్రామస్థులను ఆకర్శించారు,పాఠశాల జిహెచ్ఎంఏ వెంకట్ రెడ్డి విద్యార్థులు తమ పాత్ర లో జీవించేస్తూ ప్రజాస్వామ్య పద్ధతిలో తమను తామే పరిపాలించే అనుభవం, న్యాయకత్వ లక్షణాలు తెలుసుకున్నారు అని ప్రశంసించారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయని ఉపాధ్యాయులు శ్రీను, జానయ్య,వెంకన్న,సైదచారి, సురేందర్,వేణు,అండమ్మ, మచ్చగిరి,రామాంజమ్మ,క్రిష్ణ, శ్రీకాంత్,రాజయ్య,జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక
మంగళవారం |03| మార్చి| 2026

## సజావుగా ఇంటర్ పరీక్షలు

### పరీక్షా కేంద్రాలు తనిఖీ

### కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్, అక్షిత బ్యూరో :** జిల్లాలో కేంద్రంలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సోమవారం తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ వింగ్ కళాశాల, భగత్ నగర్ లోని అల్ఫోర్స్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను, సీసీ కెమెరా వ్యవస్థను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం, హాల్ టికెట్ల తనిఖీ, బందోబస్తు ఏర్పాట్లు తదితర విషయాలపై ఆరా తీశారు. మాల్ ప్రాక్టీస్ కి ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాసేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

## నర్మెట ఎంపీపీఎస్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ...



**నంగునూర్, అక్షిత ప్రతినిధి:** ఎంపీపీఎస్ నర్మెట పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఉపాధ్యాయ వృత్తి యొక్క గొప్పతనాన్ని అలాగే వృత్తిలోని సాధకబాధకాలను అన్నిటిని తమ అనుభవంలోకి తెచ్చుకునేందుకు ఇది ఒక మంచి వేదిక అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనీష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ప్రతిభానుసారంగా (ప్రథమ,ద్వితీయ)బహుమతుల్ని అందుకున్నారు. కార్యక్రమం లో డీఈఓగా శివ ప్రసాద్,ఎం ఇ ఓ గా రాంచరణ్,ప్రధానోపాధ్యాయులుగాగా గౌతమ్ ఉపాధ్యాయులుగా 5 వ తరగతి విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహారించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజినెస్‌లో ఉన్నతంగా ఎదగాలి

### పందెంకోడి కేఫ్ హోటల్ ప్రారంభం



**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** కొల్లాపూర్ మండల పరిధిలో పీజీ కాలేజ్ పరిసర ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి బండారి రాజు పందెంకోడి కేఫ్ ను ప్రారంభించిన కుడికిల్ల సర్పంచ్ జూపల్లి రఘుపతిరావు, కొల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ జ్యోతి రెడ్డి సత్యం, వైస్ చైర్మన్ రహీం పాషా, కాంగ్రెస్ పార్టీ కొల్లాపూర్ తాలూకా సీనియర్ నాయకుడు మేకల నాగరాజు, కౌన్సిలర్లు మహేష్, నరసింహ, నూతనంగా కేఫ్ బిజినెస్ ప్రారంభించారు. రిబ్బన కట్ చేసి షాప్ కు మొదటగా స్పెషల్ చాయిలను ఆర్డర్ చేశారు. చైర్మన్ మాట్లాడుతూ ఈ బిజినెస్ లో ఉన్నతంగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అన్నారు. బండారి రాజు చైర్మన్ ను వైస్ చైర్మన్ ను కొల్లాపూర్ తాలూకా సీనియర్ నాయకునీ, కౌన్సిలర్లని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుడికిల్ల గ్రామ ఉప సర్పంచ్ మల్లేష్ యాదవ్, మాజీ సర్పంచ్ జ్యోతిరామ్, మాజీ ఎంపిటిసి శంకర్, కుడికిల్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడం సమిష్టి బాధ్యత

### జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సిబ్బందితో సమీక్ష

### డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ రవీంద్ర నాయక్



**వరంగల్, అక్షిత బ్యూరో:** ప్రభుత్వ లక్ష్యాల మేరకు సమిష్టిగా కలిసికట్టుగా చేరుకోవాలనీ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ రవీంద్ర నాయక్ అన్నారు.

వరంగల్ జిల్లా పర్వతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పర్యవేక్షించి, ప్రోగ్రాం అధికారులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి జిల్లాలో జరుగుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను తెలుసుకున్నారు.

ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యాల వివరాల యొక్క ఘనాంకాలను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు ప్రజల అవసరాల కొరకు ప్రభుత్వము ఏర్పాటు చేసినవి అందులో పని చేస్తున్న ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు ప్రజలకు అందించవలసిన సేవలను సమయ పాలన పాటించి ఎలాంటి అంతరాయం కలగకుండా సేవలందించాలని సూచించారు. ప్రోగ్రాం అధికారులు ప్రతి మెడికల్ ఇన్స్టిట్యూట్ ను క్రమము తప్పకుండా పర్యవేక్షణలు చేస్తూ ఫలితాలు రాబట్టడానికి సిబ్బందిని ప్రోత్సహించాలని కోరినారు. ఆరోగ్య కేంద్రాలు నిర్వర్తించాల్సిన విధులపై సుదీర్ఘంగా పరిశీలించి లక్ష్యాలను చేరుకోవాలన్నారు.



ఈ కార్యక్రమములో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు,

డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య, వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# చెడుపై విజయానికి ప్రతీక హోలీ

### విశ్వశాంతిలో హోలీ వేడుకలు.

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దేశవ్యాప్తంగా రంగులతో ఆనందంగా జరుపుకొనే పండుగ హోలీ అని విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం విశ్వశాంతి లో హోలీ పండుగ ప్రాధాన్యత తెలియజేస్తూ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. రంగుల పండుగను పురస్కరించుకొని విద్యార్థులు రంగులు పులుముకొని శుభాకాంక్షలు తెలిపారు. రంగులు పులుముకోవడం అంటే ఒకరికొకరు ప్రేమను, స్నేహాన్ని,ఐక్యతను పెంచుకోవడమే అన్నారు



ప్రిన్సిపల్ నాగేశ్వరరావు మాట్లాడుతూ... హోలీ పండుగ ప్రజలలో ప్రేమను, ఐక్యతను పెంచుతుందన్నారు.

హోలీ పండుగ వెనుక కథ ఒకప్పుడు హిరణ్యకశిపుడు అనే రాక్షస రాజు ఉండేవాడు.

అతను తానే దేవుడిని అని అందరూ పూజించాలనుకున్నాడు. కానీ అతని కుమారుడు ప్రహ్లాదుడు మాత్రం శ్రీమహావిష్ణువుకు భక్తుడిగా ఉండేవాడు. దీనికి హిరణ్యకశిపుడు చాలా కోపగించాడు. ప్రహ్లాదుడిని ఎన్నో విధాలుగా శిక్షించాడు. చివరకు హిరణ్యకశిపుడు తన చెల్లెలైన హోలిక సహాయం తీసుకున్నాడు. హోలికకు అగ్ని తగలదు అనే వరం ఉండేది. ఆమె ప్రహ్లాదుడిని ఒడిలో పెట్టుకుని అగ్నిలో కూర్చుంది. కానీ ప్రహ్లాదుడి భక్తి వల్ల అద్భుతం జరిగింది. హోలిక అగ్నిలో దహనమైంది. ప్రహ్లాదుడు సురక్షితంగా బయటపడ్డాడు. ఇది మంచి చెడుపై గెలుస్తుంది అనే సందేశాన్ని ఇస్తుంది. ఇది చెడును దహనం చేసి మంచిని ఆహ్వానించడాన్ని సూచిస్తుంది.

## ఘనంగా హఫీజ్‌పేట్ జనప్రియ సాయిబాబా ఆలయ 26వ వార్షికోత్సవం..

### పాల్గొన్న బాలింగ్ గౌతమ్ గౌడ్..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియ అపార్ట్మెంట్ శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ 26వ వార్షికోత్సవ వేడుకలు ఆలయ నిర్వహణ కమిటీ చే సోమవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా హఫీజ్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ హాజరై ఆలయంలో సాయిబాబా కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌతమ్ గౌడ్ మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని, లోకకళ్యాణం కోసం ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో



ప్రవీణ్ గౌడ్, గురుప్రసాద్, రాముగౌడ్, బ్రహ్మానంద రెడ్డి, శ్రీనివాస్ , నాయుడు తదితరులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# అలుపెరగని ప్రజాసేవకుడు డిఎస్ఆర్‌కె ప్రసాద్..

మియాపూర్ అక్షిత ప్రతినిధి.. గత 20 సంవత్సరాలుగా శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధిలో ప్రజలకు విశిష్ట సేవలను అందిస్తూ, రాజకీయ పార్టీలకు, కుల మతాలకు అతీతంగా అనేక సేవాకార్యక్రమాలు చేపట్టి, ప్రజలతో ప్రతి రోజు మమేకమై ప్రజల అవసరాలు తీర్చడం ఆయనకు అలవాటుగా మార్చుకున్న వ్యక్తి డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ప్రసాద్స్ ఫౌండేషన్ స్థాపించి, స్వైన్ ఫ్లూ మందులు దగ్గరనుంచి, కరోనా వాక్సినేషన్స్ వరకు, అర్హులయిన వారికి రేషన్ కార్డ్స్, పెన్షన్స్ ఇప్పించడం కరోనా సమయం లో ఉచిత మందుల పంపిణీ, నిత్యావసరాల పంపిణీ, పేద ప్రజలకు తోపుడు బండ్లు, కుట్టు మిషన్లు, వెట్ గ్రైండర్స్, దుప్పట్లు, వికలాంగులకు చేయూత, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో, కర్నూలు, విశాఖపట్నం వరద బాధితులకు నిత్యావసరాలు, విరాళాలు, దుప్పట్లు, పంపిణి వంటి ఎన్నో సేవలు అందించడం జరిగింది, యువ ఇంజనీర్ కి యాక్సిడెంట్ జరిగితే నిమ్స్ హాస్పిటల్ లో వారికి చికిత్స కోసం ధన సహాయం చేయడం జరిగింది. గవర్నమెంట్ స్కూల్స్ లో పుస్తకాలు, ఎక్సమినేషన్ కిట్స్, ఉచిత వైద్య సేవలు అందించడం జరిగింది, ముఖ్యంగా పలు కాలనీలలో కార్పొరేట్ హాస్పిటల్స్ వారిని తీసుకొచ్చి ఇప్పటికి 15 ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి, పేద వారికి అండగా ఉంటూ, సమాజ సేవ చేస్తున్నారు, ప్రసాద్స్ ఫౌండేషన్ లో డి ఎస్ ఆర్ కె ప్రసాద్ తో పాటు లీలా ప్రసాద్ ఫౌండేషన్ డైరెక్టర్ గా, ప్రోగ్రాం చీఫ్ కో ఆర్డినేటర్ గా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. యువతకు క్రికెట్, షటిల్ బ్యాట్మింటన్ పోటీలు నిర్వహించి బహుమతులు అందించడం జరిగింది, ముఖ్యం గా చేతన ఫౌండేషన్ వెనిగళ్ళ రవి కుమార్ సహకారంతో, వారి స్ఫూర్తి తో ప్రసాద్స్ ఫౌండేషన్ స్థాపించడం, పేదల పాలిట ఒక వరం గా భావిస్తున్నట్లు ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ తెలిపారు, అనాథ పిల్లలకు ఫ్రూట్స్, బ్రెడ్స్, నిత్యావసరాలు, గత 20 సంవత్సరాలలో అనేక సార్లు సహాయం చేయడం జరిగింది. అనాథలు ఫుట్ పాత్ మీద పడుకునే వారిని గుర్తించి వారికి ఆహారం అందించడం, వారికి దుప్పట్లు అందించడం జరిగింది. అలాగే సేవే లక్ష్యం సేవే ముఖ్యం అనే నినాదం తో ఎన్నో కార్యక్రమాలు చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా వేల సంఖ్యలో మొక్కలు నాటారు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా, జోన్ చైర్మన్ గా, అనేక బ్లడ్ డొనేషన్ క్యాంపులు, హెల్త్ క్యాంపులు, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు, కళ్ల అద్దాల పంపిణి, కంటి రెటీనాలు కలెక్ట్ చేయడం జరిగింది, ముఖ్యం గా ప్రసాద్స్ ఫౌండేషన్ సభ్యులు ఏ కార్యక్రమం తలపెట్టినా అందుబాటులో ఉండడం, తలపెట్టిన కార్యక్రమం కోసం అహర్నిశలు కృషి చేయడం చాలా సంతోషంగా ఉంది అని ప్రసాద్స్ ఫౌండేషన్ డైరెక్టర్ లీలా ప్రసాద్ తెలిపారు. అలాగే మా ప్రసాద్స్ ఫౌండేషన్ రీల్స్ కాదు రియల్ గా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ప్రతి నిత్యం ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ, ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి వారికి అండగా వుండే ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ కి, మా సభ్యులు భాషా , రవి, వినోద్ చౌదరి, సురేందర్, రాంబాబు, మూర్తి , శేఖర్ నాయుడు, వెంకట్రావ్, ఎం ఆర్ కె చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి , నరేశ్ నాని, అభిజిత్, రాము, యశ్వంత్, వరుణ్, మహేశ్ బాబు లకు ధన్యవాదాలు తెలుపుతూ రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని లీలా ప్రసాద్ తెలిపారు.





# సోదరభావానికి ప్రతీక హోలీ

**హోలీ వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి**

**కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం**

కరీంనగర్, అక్షిత బ్యూరో : రంగుల పండుగ హోలీని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా ప్రజలకు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ సౌహార్దానికి, సోదరభావానికి ప్రతీక అని, ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో చట్టబద్ధంగా వేడుకలు జరుపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా కమిషనరేట్ పరిధిలో సూచనలు జారీ చేశారు.చర్మం మరియు కళ్లకు హాని చేసే రసాయనిక రంగులను కాకుండా, సహజ సిద్ధమైన రంగులను మాత్రమే వాడాలి. ఇతరుల అనుమతి లేకుండా వారిపై రంగులు లేదా నీరు చల్లడం నేరం. మహిళలు, వృద్ధులు మరియు పిల్లల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి. బలవంతంగా రంగులు పూసే వారిపై కఠిన చర్యలు ఉంటాయి.మద్యం సేవించి వాహనాలు నడపడం పూర్తిగా నిషేధం. మోటార్ సైకిళ్లపై ట్రిపుల్ రైడింగ్, మితిమీరిన వేగం, స్టంట్లు చేసే వారి వాహనాలను సీజ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. హోలీ సాకుతో ఈవ్-టీజింగ్ లేదా మహిళలను వేధించే వారిపై నిఘా ఉంచడానికి ప్రత్యేక పోలీసు బృందాలను మోహరించనున్నట్లు తెలిపారు. అనుమతి లేకుండా డీజే సౌండ్ సిస్టమ్స్



వాడకూడదు. నిర్ణీత శబ్ద పరిమితులను మించరాదు. సోషల్ మీడియాలో పుకార్లు వ్యాప్తి చేసినా, మతపరమైన ఉద్రిక్తతలు పెంచే పోస్టులు పెట్టినా ఐటీ చట్టం ప్రకారం కఠినంగా శిక్షలు ఉంటాయన్నారు.హోలీ కార్యక్రమాలు నిర్వహించే వారు స్థానిక పోలీస్ స్టేషన్ నుండి ముందస్తు అనుమతి పొందవలసిన అవసరం ఉందని పేర్కొన్నారు.వేడుకల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా లేదా అత్యవసర సహాయం కావాలన్నా వెంటనే 'డయల్ 100' కు కాల్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని కమిషనర్ కోరారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి సురక్షితమైన హోలీ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## శ్రీపాదరావు సేవలు చిరస్మరణీయం: వరంగల్ సీపీ



వరంగల్, అక్షిత బ్యూరో: వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో దుద్దిళ్ల శ్రీపాదరావు 91వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీపాద రావు చిత్రపటానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం డీసీపీలు, అదనపు డీసీపీ, ఏసీపీ, ఇతర పోలీస్ అధికారులు పూలతో నివాళులర్పించారు. ప్రజాసేవకు అంకితమైన మహా నాయకుడు శ్రీపాదరావుని వరంగల్ సీపీ పేర్కొన్నారు.

## పదవీవిరమణ అనంతరం కుటుంబ సభ్యులతో గడపండి

**వరంగల్ సిపి**



వరంగల్, అక్షిత బ్యూరో: పదవీ విరమణ అనంతరం పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యుల కోసం సమయం కేటాయించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ విభాగంలో సుధీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారుల శనివారం ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.

పదవీ విరమణ పొందిన వారిలో సబ్ ఇన్స్ స్పెక్టర్లు సిద్దయ్య, సాంబారెడ్డి కనకచంద్రం, సయ్యద్ చాంద్ పాషా,లింగారెడ్డి,రాజు ఆర్.ఎస్.ఐ మహమూద్, ఏ. ఆర్. ఏ. ఎస్. వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుళ్ళు రమేష్, రాములు వున్నారు. ఈ సందర్భంగా అదనపు సీపీ మాట్లాడుతూ సుధీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖ కు సేవాలందించిన పదవీవిరమణ చేస్తున్న అధికారులు నేటి తరం పోలీసులకు ఆదర్శంగా నిలుస్తారని. పదవీ విరమణ అనంతరం పోలీస్ సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని. పదవీ విరమణ తర్వాత ప్రభుత్వం నుండి అందే డబ్బు ను భవిష్యత్తు అవసరాలకు భద్రపర్చుకోవాలని సీపీ సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్,ఆర్. ఐలు స్పర్జన్ రాజ్, సతీష్, ఆర్. ఎస్. ఐ శ్రవణ్ కుమార్ తో పాటు, ఇతర పోలీస్ సిబ్బంది, పదవీ విరమణ సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఠానాకు చేరిన పది పరీక్షా పేపర్లు



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి : పది పరీక్షల ప్రశ్నా పత్రాలకు ఠానాకు చేరాయి. ఈనెల 14 నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి సెట్ -× ప్రశ్నాపత్రాలు ఈరోజు టౌన్ టు పోలీస్ స్టేషన్ మిర్యాలగూడ నందు మండల విద్యాధికారి ధర్మా నాయక్ మరియు పేపర్ కస్టోడియన్లు గుడిపాటి కోటయ్య, బొడ్డు సైదులు ల ఆధ్వర్యంలో చీఫ్ సూపరిండెంట్ మరియు డిపార్ట్మెంటల్ అధికారుల సమక్షంలో డిపాజిట్ చేసి లాకప్ కు తాళం వేసి సీలువేయనైనది.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# దుద్దిల్ల శ్రీపాదరావుకు ఘన నివాళులు



నిర్మల్, అక్షిత ప్రతినిధి : ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడిన గొప్ప వ్యక్తి దుద్దిళ్ల శ్రీపాదరావు అని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.

సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ దివంగత దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం మంచి విషయమని అన్నారు. శ్రీపాదరావు చేసిన మంచి పనులే ఆయనను జనాల్లో చిరస్థాయిగా గుర్తుండిపోయేలా చేశాయని, నేటి తరానికి ఆయన ఆదర్శమని కొనియాడారు. ఆయన ఆశయాలు, లక్ష్యాల సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కిషోర్ కుమార్, వెంకటేశ్వర్లు, ఆర్డిఓ రత్నకళ్యాణి, సిపిఓ జీవరత్నం, డీఈవో భోజన్న, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డిటిడివో అంబాజీ, జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్ర, సాంకేతిక రంగాలలో భారతదేశం అగ్రదేశాలకు దీటుగా దూసుకుపోతుంది

## లిటిల్ బర్డ్ హై స్కూల్ కరస్పాండెంట్ మల్ల శ్రీనివాస్






యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్: యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం లిటిల్ బర్డ్స్ హై స్కూల్ లో సోమవారం సివి రామన్ జయంతిని పురస్కరించుకొని సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించారు. తమ పాఠశాల లోని విద్యార్థిని విద్యార్థులు తమ మేధోసంపతిని వెలికితీయడానికి ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యార్థులు తమ నైపుణ్యతను ప్రదర్శించి అబ్బురపరిచారు అన్నారు. సైన్స్ ఫెయిర్ నిర్వహణతో తమకు ఎంతో గర్వకారణంగా ఉంది అన్నారు . మానవ సమాజం మారుతున్న కాలానుగున పరిస్థితులను బట్టి నాటి నుంచి నేటి వరకు వివిధ రంగాలలో పురోగతి సాధించి ఆధునిక జీవన విధానానికి అనుగుణంగా టెక్నాలజీకి అనుబంధంగా మారిపోయి సాగుతున్న జీవన పరిస్థితులు అద్దం పడుతుంది అన్నారు. ఈ క్రమంలో విద్యార్థులు తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించడం జరిగిందన్నారు.ముఖ్యంగా భారతదేశ శక్తి, సైనిక సామర్థ్యం ప్రపంచంలోని అన్ని దేశాలకు గుబులు పుట్టించే స్థాయిలో మన రక్షణ వ్యవస్థ తీర్చిదిద్దుకోగలిగామని ఈ సందర్భంగా అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు అన్ని రంగాలలో ఆలోచన కలిగి భవిష్యత్తు కోసం మంచి మార్గాలు నేర్చుకోవడానికి ఈ సైన్స్ వేరు ఎంతగానో దోహదపడుతుందన్నారు.

# యువ నాయకత్వంపై విశ్వాసం... పార్టీకి గుడ్‌బై చెప్పిన సయ్యద్ ఇర్ఫాన్

## భైంసా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ సమక్షంలో స్వతంత్ర వర్గంలో చేరిక



నిర్మల్ అక్షిత బ్యూరో: భైంసా పట్టణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. వార్డ్ నెంబర్ 5కు చెందిన మాజీ ఎంఐఎం కౌన్సిలర్ సయ్యద్ ఇర్ఫాన్ తన ఎంఐఎం పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి, తన అనుచరులతో కలిసి స్వతంత్ర వర్గంలో చేరినట్లు అధికారికంగా ప్రకటించారు.

ఆదివారం భైంసా మున్సిపల్ వైస్ చైర్మన్ మీర్జా ఇద్దరిస్ బేగ్, చైర్మన్ తుమ్మల దత్తాత్రి సమక్షంలో ఆయన ఈ నిర్ణయం వెల్లడించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో స్వతంత్ర వర్గ నాయకులు, కార్యకర్తలు సయ్యద్ ఇర్ఫాన్‌కు పూలమాలలు, శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. గత నెలలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులు భైంసా మున్సిపల్ పీఠాన్ని దక్కించుకోవడం గమనార్హం. పట్టణ ప్రజలు యువ నాయకత్వంపై ఉంచిన విశ్వాసానికి ఇది నిదర్శనమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గత పాలకుల పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేసిన ప్రజలు మార్పు కోరుకుంటూ యువ అభ్యర్థులకు పట్టం కట్టినట్లు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సయ్యద్ ఇర్ఫాన్, “పట్టణ అభివృద్ధి కోసం ప్రజలు యువతపై విశ్వాసం ఉంచారు. ఆ విశ్వాసాన్ని నిలబెట్టే దిశగా నేను కూడా యువ నాయకత్వానికి మద్దతుగా నిలుస్తున్నాను. స్వతంత్ర వర్గం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు నా వంతు సహకారం అందిస్తాను” అని తెలిపారు. ఈ చేరికతో భైంసా పట్టణ రాజకీయ సమీకరణాల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశముందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. భైంసా పట్టణ అభివృద్ధి, పారదర్శక పాలన లక్ష్యంగా స్వతంత్ర వర్గం ముందుకు సాగుతుండగా తాజా రాజకీయ పరిణామాలు ఆసక్తికరంగా మారాయి.



# సింగరేణిలో పలువురు ఉద్యోగులకు పదోన్నతులు

## జీఎం చింతల శ్రీనివాస్ చేతులమీదుగా ఆర్డర్ లు అందజేత







సత్తుపల్లి, అక్షిత న్యూస్: సోమవారం రోజు జేవిఆర్ఓసి ఉద్యోగులకు కెరీర్ గ్రోత్ స్కీం ద్వారా జేవిఆర్ఓసీలో 16 మంది ఉద్యోగులకు (హెడ్ ఓవర్ మన్ గ్రేడ్-ఎ నుంచి గ్రేడ్-ఎ1 పొందిన వారు 5 మందికి , ఓవర్ మన్ గ్రేడ్-బి నుంచి హెడ్ ఓవర్ మన్ గ్రేడ్-ఎ పొందిన వారు 7 మందికి అంతేకాకుండా టైం రేటెడ్ వేకెన్సీలను ద్వారా ఐదు గురు పదోన్నతి పొందినారు. కెరీర్ గ్రోత్ స్కీం ద్వారా కిష్టారం ఓసీ లో ఒకరికి వెల్డర్ కేటగిరీ - ×ఎ నుంచి కేటగిరీ-ఎ మరియు జె ఆర్ జె వి ఆర్ సి హెచ్ పి లో మెకానికల్ (ఫొరెమన్ ) గ్రేడ్ -బి నుంచి ఎ ఒకరికి పదోన్నతులను కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన సత్తుపల్లి ఏరియా జిఎం చింతల శ్రీనివాస్ చేతుల మీద ప్రమోషన్ ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో జేవిఆర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్విఆర్ ప్రహ్లాద్, జై వి ఆర్ ఓ సి, ప్రాజెక్ట్ ఇంజనీర్ డి. శ్రీనివాసరావు, జె వి ఆర్, ఎస్ ఓ ఎం బి రాజేశ్వరరావు ఓ సి ఎం జి. కళ్యాణ్ రామ్ , ఏ ఐ టి యూ సి బ్రాంచ్ సెక్రటరీ సుధాకర్, ఐ ఎన్ టి సి, వైస్ ప్రెసిడెంట్, బి. కోటేశ్వరరావు,ఏ ఐ టి యూ సి పిట్ సెక్రటరీ సింగ్ నరసింహారావు మరియు వెల్ఫేర్ ఆఫీసర్ కె శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మాతృదేవోభవ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

## కోదాడలో మెగా వైద్య శిబిరం

## ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ

## పట్టణంలో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం అధ్యక్షురాలు పబ్బా గీతా దేవి



కోదాడ అక్షిత ప్రతినిధి: మాతృదేవోభవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్.ఎస్.వి ఫంక్షన్ హాల్‌లో యశోద హాస్పిటల్ వారి సౌజన్యంతో సోమవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు మాతృదేవోభవ ట్రస్ట్ చేస్తున్న కృషిఅభినందనీయమన్నారు. శిబిరంలో సుమారు 300 మందికి పైగా రోగులకు గుండె మరియు ఎముకల వ్యాధులకు నిపుణులైన వైద్యులతో ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఈరోజు మెగా క్యాంపు ఏర్పాటు చేసిన అధ్యక్షురాలు పబ్బ గీతా దేవిని పలువురు నాయకులు ట్రస్ట్ సభ్యులు అభినందించారు ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ వాడపల్లి రంగమ్మ, గుండపునేని నాగేశ్వరరావు, పందిరి నాగిరెడ్డి, సొసైటీ కోదాడ అధ్యక్షురాలు పబ్బా గీతా దేవి, కార్యదర్శి ఓరుగంటి రమాదేవి, కోశాధికారి ఇమ్మడి సతీష్ బాబు, గౌరవ అధ్యక్షులు రాచర్లకమలాకర్,ఉపాధ్యక్షులు బొగ్గారపు రేఖా రాణి, మంజుల, స్వాతి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.